# యువత భవిష్యత్తు మార్చేందుకు అవకాశం ఇవ్వాలి : టీజీ భరత్



**కర్నూలు న్యూసిటీ, మార్చి 25, ప్రభాతవార్త:** యువత భవిష్యత్తును మార్చేందుకు రానున్న ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ యువతను కోరారు. నగరంలోని కొత్తపేట ప్రాంతానికి చెందిన యువకులు జెఎం బ్రదర్స్ అధ్వర్యంలో హనీఫ్‌ఖాన్ తదితరులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం సత్యం గౌడ్ అధ్వర్యంలో బంగారుపేట యువకులు టిడిపిలో చేరారు. 49వ వార్డుకు చెందిన రామూర్తి, కౌశిక్ ఉదయ్ అధ్వర్యంలో యువకులు టీడీపిలో చేరారు. మౌర్యఇన్‌లో జరిగిన ఈకార్యక్రమంలో టీజీ భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిస్తే యువతకు భవిష్యత్తు ఉంటుందన్నారు. టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వంలో ప్రజలందరికి న్యాయం జరుగుతుందని చెప్పారు. కర్నూలు ప్రజల కోసం తాను స్వయంగా 6 గ్యారెంటీలను రూపొందించినట్లు చెప్పారు. ఐదేళ్ళల్లో వీటిని అమలు చేస్తామన్నారు. యువత కోసం ప్యాక్టరీలు తెస్తామన్నారు. పెరిగిపోయిన నిత్యావసర వస్తువుల ధరలు, కరెంటుచార్జీలు పన్నులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్తితులు చుస్తున్నామన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ధరలు నియంత్రణలో ఉంటాయన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అంతకు ముందు9, 11 వార్డులకు చెందిన పలువురు గౌస్ అధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్కీటూ గోపీ పాల్గొన్నారు.


కర్నూలు | నంద్యాల
వార్త
26 మార్చి , 2024 మంగళవారం పేజీలు 4


## ఇంతకు ఆస్పరిలో.. ఏమి జరిగింది..!?

- అనుమానస్పదంగా రక్తపు మరకలు
- డాగస్వ్కాడ్‌తో తనిఖీలు





2లో

**ఆస్పరి, మార్చి 25, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సుబ్బారెడ్డి బొరుగుల బట్టి ఇంటి కాంపౌండ్ లో అలాగే ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం (మేరి చర్చి) వెనుక భాగంలో అనుమానస్పదంగా రక్తపు మరకలు ఉండడంతో సిఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో సోమవారం డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. అయితే సుబ్బారెడ్డి ఇంటి దగ్గర ఉన్న రక్తపు మరకల వాసన పసిగట్టి బయలుదేరిన డాగ్ స్క్వాడ్ మేరీ మాత చర్చి వెనకాల, చర్చి సమీ పంలో ఉన్న ఇటుకల బట్టి అలాగే మోటార్ వర్క్ షెడ్డు దగ్గర ఆగి కెజిబివి పాఠశాల వెనుక భాగంలో ఉన్న మురికి కాలువ వెంబ డి తిరిగి సుబ్బారెడ్డి ఇంటికే డాగ్ స్క్వాడ్ ఆగింది. అయితే ఆస్పరిలో ఏమి జరిగింది అంటూ ప్రజలు ఎవరికి

# అహోబిలంలో రథోత్సవం.. రమణీయం..!







**ఆళ్లగడ్డ, మార్చి 25, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహోబిలంలో సోమవారం రథోత్సవం రమణీయంగా జరిగింది. ఉదయాన్నే ఉత్సవ మూర్తులు శ్రీప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించి రథంలో ఆశీనులను చేశారు. వేలాది మంది భక్తులు తిలకిస్తుండగా శ్రీఅహోబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప రంగనాథయతీంద్ర మహాదేశికన్ పూజలు నిర్వహించారు. ఈరథోత్సవ కార్యక్రమం రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, శ్రీరామతీర్థం పుట్లాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, నాయకులు గంగుల సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ గజ్జెల రాఘవేంద్రారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి తదితరులు రథంలాగి ప్రారంభించారు. అహోబిలం ఆలయ మాఢవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు మాట్లాడుతూ కళ్యాణం రోజు స్వామి అమ్మవార్లను నేరుగా దర్శించుకోలేని భక్తులకు దర్శనం ఇచ్చేందుకు రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రథోత్సవం వెంటన భక్తులు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు చేస్తున్న తీరు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. జిపిఎ సంపత్, ఓఎస్‌డి శివప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసరు సేతురామన్‌ల అధ్వర్యంలో రథోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అలాగే ఎగువ అహోబిలంలో ద్వాదశ ఆరాధనం, పుష్పయాగం, రాత్రి గరుడోత్సవం, ధ్వజావరోహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## వైభవంగా శ్రీ ఉమామహేశ్వర్లకు పల్లకిసేవ



**బనగానపల్లెరూరల్, మార్చి25, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్బంగా వైభవంగా పల్లకిసేవను నిర్వహించారు. ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నంది మండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి. చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాధ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలి జరుపుకున్న కేంద్రబలగాల అధికారులు

**నంద్యాల క్రైం, మార్చి 25, ప్రభాతవార్త:** హోలి పండుగ పురస్కరించుకొని కేంద్ర బలగాల అధికారులు జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి అధ్వర్యంలో ఘనంగా హోలి పండుగ నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరయిన ఎస్పీ కేంద్ర బలగాల సిబ్బందితో కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం వారు ఉండటానికి ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. హోలి పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు కావాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కేంద్ర బలగాల కమాండెంట్ బాన్‌లాల్‌శ్యాం, డిప్యూటి కమాండెంట్ నీరజ్‌కుమార్, అసిస్టెంట్ కమాండర్ అజయ్‌కుమార్, టౌన్ డిఎస్పీ రవీంధ్రనాధ్‌రెడ్డి, సిఐ నరసింహులు, చలపతి, రాజారెడ్డి, దస్తగిరిబాబు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.



## 7అసెంబ్లీ ఒక యంపి స్థానాలను క్లీన్‌స్వీప్ చేస్తాం - బైరెడ్డి శబరి

**నంద్యాల, మార్చి 25, ప్రభాతవార్తప్రతినిధి :** రాబోవు ఎన్నికల్లో నంద్యాల జిల్లాలో ఉన్న 7 అసెంబ్లీస్థానాలు, ఒక యంపి సీటు క్లీన్‌స్వీప్ చేస్తామని నంద్యాల తెలుగు దేశం పార్టీ యంపి అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. సోమవారము నంద్యాల పట్టణంలో ఉన్న తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి యన్‌యండి ఫరూక్‌తో కలిసి పాత్రికేయుల సమావేశము నిర్వహించారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని 5సంవత్సరాల పాటు పాలించిన వైసిపి అన్ని విదాలుగా సర్వనాశము చేసిందన్నారు. ముఖ్యంగా ప్రజలపై లక్షకు పైగా అప్పు మోపిందన్నారు జగన్ పాదయాత్ర సమయమలో ఎన్నో హామీలు ఇచ్చాడు కాని వాటినన్నింటికి విస్మరించారని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయారని చెప్పారు. అసలు ఇరిగేషన్ అంటే వీళ్లకు లెక్కలేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాది ఉద్యోగ అవకాశాలు తెలుగు దేశం ప్రభుత్వంహయాములో ఇచ్చిందన్నారు. వైసిపి అదికారములోకి వచ్చిన పిదప ముష్టి సచివాలయం , వాల ంటరీ పోస్టులను మాత్రమే ఇచ్చారని చెప్పారు., అలాగేరాష్ట్రంలోపరిశ్రమలు తెలుగు దేశం హయాంలో ఏర్పాటు చేసినవే అన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన పిదప కొత్తవి రాక పోగా ఉన్న వాటిని తరిమికొట్టారని ఆరోపించారు. అలాగే నంద్యాల పట్టణంలో నిరుపేదల కోసం తెలుగు దేశం హయాములో 10వేల టిట్కో ఇల్లు నిర్మిస్తే 5సంవత్సరాల కాలంలో వాటిని పేదలకు అప్పగించలేకపోయారన్నారు. జిల్లాలోఎవరన్నా బాగుపడ్డారంటే అది వైసిపి యంయల్ఎలు, వైసిపి నాయకులే అని ఆరోపించారు. కాబట్టి ప్రజలు దీనిని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగు దేశం పార్టికి ఓటు వేసి చంద్రబాబును సించ చేసుకోవడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో జిల్లాలో ఉన్న 7స్థానాలతో పాటు యంపి స్థానము కూడా తెలుగు దేశం పార్టి కైవశము చేసుకుని క్లిన్ చిప్ చేస్తుందన్నారు. అనంతరము పరూక్ మాట్లాడుతూ ఇక్కడున్న వైసిపి నాయకులు కేవలము ధనబలంతోనే ముందుకు వెళ్లుతున్నారని ముఖ్యమంత్రి పర్యటనకు డబ్బులను విచ్చలవిడిగా వెదజల్లి ప్రజలను తరలిస్తున్నారని చెప్పారు. సియం ఏ మొఖము పెట్టుకుని రాయలసీమకు వస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమకు ఏమైనా ప్రాజెక్టుతీసుకుని వచ్చారా సీమకు నిదులు కేటాయించారాఅని ఎద్దేవ వేవారు. అలగనూరు రిజర్వాయరు పగులకొట్టడముతో తాగడానికి కూడ నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. నీటి కోసం జనం అల్లాడుతుంటే నీటి సమస్య గురించి ముఖ్యమంత్రి ఏ రోజైన చర్చించారా రాష్ట్రం డ్రగ్స్ మాఫియాగా మారిందన్నారు. డ్రగ్స్ విచ్చలవిడిగా సరఫరాఇ అవుతున్నా దానికి ఏరోజన అరికట్టారా అంటు ప్రశ్నించారు.



## కొర్రపోలూరు, సోమాపురం గ్రామాల్లో టీడీపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం..!

- కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
- సంపద సృష్టితోనే రాష్ట్ర సంక్షేమం
- టీడీపీ అభ్యర్థి గౌరు చరితారెడ్డి

**గడివేముల, మార్చి25, ప్రభాతవార్త;** రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం అప్పులతో కాదని, సంపద సృష్టితోనే సాధ్యమని, అలా రాష్ట్రంలో సంపద సృష్టించడం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడికి మాత్రమే సాధ్యమని పాణ్యం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గౌరుచరితారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారంనాడు గడివేముల మండలంలోని కొర్రపోలూరు, సోమాపురం గ్రామాల్లో బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారంటీ సూపర్ సిక్స్ డోర్ టూ డోర్ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా గౌరు చరితారెడ్డి కొర్రపోలూరు, సోమాపురం గ్రామాల్లోని పలు కాలనీల్లో పర్యటించారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధి 30 యేళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించడం ద్వారా రాష్ట్రాన్ని మరలా దారిలో పెట్టవచ్చన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను పంచుతూ టీడీపీ జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరిస్తూ, ఇంటింటికి తిరిగి ప్రజల కష్టాలను, సమస్యలను తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వ పాలనకుగత అరాచక పరిపాలన విధానానికి మధ్య తేడాను గుర్తించాలని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల్లో టీడీపీ పార్కిఇతమ అమూల్యమైన ఓటును వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించి చంద్రన్న రాజ్యంవచ్చేలా చూడాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలోమండలకన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకుడు బిడుదూరి సీతారామిరెడ్డి, పంట రామచంద్రారెడ్డి, దుర్వేసి కృష్ణయాదవ్, ఎస్ఏ రఫిక్, యువ నాయకుడు ఉండుట్ల గంజర్ల గణేష్‌రెడ్డి, ఐటీడీపీ బివిఎన్ రాజు, జయన్న, వడ్డు లక్ష్మిదేవి, సుభద్రమ్మ, బూజునూరు మల్లికార్జున నాయుడు, శంకర్‌రెడ్డి, దొమ్మరి రమణ, సాంబశివుడు, వెంకటస్వామి నారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి అధికారంలోకి వస్తేనే గ్రామాలు సస్యశ్యామలం

- డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి



**బేతంచెర్ల, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తేనే గ్రామాల్లో అన్నిరకాల అభివృద్ధి జరిగి సస్యశ్యామలం అవుతాయని డోన్ నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోకి ఎం పెండెకల్, మర్రికుంట, వెంకటగిరి, రేపల్లె, వీరాయిపల్లె గ్రామాల్లో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల్లో టిడిపి మండల కన్వీనర్ యల్ల నాగయ్య పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మీలతో కలిసి ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సాగునీరు లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. అలాగే రైతులకు సరైన ఆర్థిక ప్రోత్సాహం లేకపోవడంతో వ్యవసాయం చేయడం తీవ్ర ఇబ్బంది మారిందన్నారు. కష్టపడి పండించిన పంటకు సైతం గిట్టుబాటు ధరలు లేకపోవడంతో పలువురు రైతులు సాగుకుచేసిన అప్పు ఇచ్చేందుకు దారిలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి రైతుల సమస్యలపై గానీ ఈగ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అవగాహన లేకపోవడమే కారణమని ఈప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్ధిచెప్పి అన్నివర్గాల అభివృద్ధి కోరుకునే టిడిపికే ఓటు వేయాలని కోరారు. ముందుగా అయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను వివరించడం జరిగింది. తండ్రికోసం తనయ అలుపేరగని ప్రచారం: డోన్ టిడిపి, జనసే, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి విజయం కోసం ఆయన కూతురు కోట్ల చిత్రమ్మ బేతంచెర్లలో అలుపేరగని ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మీ, మాజీ ఎంపిటిసి బుగ్గన ప్రభాకర్‌రెడ్డి, భీమేశ్వర్‌రెడ్డిలతో కలిసి బైటీపేటలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తు మహిళలకు, యువతకు భవిష్యత్తు తరాలకు భరోసా ఇవ్వగలిగేది టిడిపి అని ప్రతిఒక్కరు గుర్తించి జరగబోయే ఎన్నికల్లో కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డికి విజయం కట్టబెట్టాలని ఆమె కోరారు. అయా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు కోట్ల గిరిధర్‌రెడ్డి, కౌన్సిలర్ రామాంజనేయులు, జాకీరుల్లా బేగ్, మోహన్‌గౌడ్, రాజగోపాల్‌రెడ్డి, పెండెకల్ మాజీ సర్పంచ్ పెద్ద వెంకటేశ్వర్లు, రవీంధ్రనాయక్, మాదవ్, న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, బి శ్రీనివాసులు, మాజీ జడ్పీ చైర్మన్ అకేపోగు వెంకటస్వామి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## యాగంటిపల్లె గ్రామానికి చెందిన 25 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరిక

- వైఎస్సార్‌సీపీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



**బనగానపల్లె, మార్చి25, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన 25 కుటుంబాలు బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో సోమవారం చేరారు. పార్టీలో చేరిన వారిలో దివాకర్, లోకేష్, ఉదయ్, గంగాధర్, కార్తీక్, కుక్కలయ్య, దస్తగిరి, మధు, రేవనూరు ఉసేనయ్య, చంద్ర, శ్రీనివాసులు, గజ్జ మద్దిలేటి, పైయింటి మధు, తలారి కుమార్, వడ్డె కర్రెన్న, తలారి కిషోర్, మద్దిలేటి, చిన్న మద్దిలేటి, పెద్దమద్దిలేటి, సుదర్శన్, నాగార్జున్‌లకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అభివృద్ధికి ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మే 13న జరగబోయే పోలింగ్‌లో బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ ర్యక్రమంలో కొప్పెర్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం : బుడ్డా

- బుడ్డా సమక్షంలో వైకాపా నుండి తెదేపాలోకి 50 కుటుంబాలు



**వెలుగోడు, మార్చి25, ప్రభాతవార్త :** అంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి లభించాలన్నా భారీగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే ఒక్క చంద్రబాబు నాయుడుకే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలనియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం వెలుగోడు మండలంలోని మోతుకూరు గ్రామంలో సీ రామానాయుడు, పరమేశ్వర్, బాలకృష్ణ, భాస్కర్‌రెడ్డి ల అధ్వర్యంలో మోతుకూరు సర్పంచ్ చిన్నక్క, వైకాపా నియోజకవర్కగ యువజన సంఘం అధ్యక్షుడు మడివేల సుధాకర్‌రెడ్డి లతో పాటు 50 కుటుంబాలు బుడ్డా సమక్షంలో వైకాపా నుండి తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా అయన వారికి పార్టీ కండవ కప్పి పార్టీలోకి అహ్వానించారు. అలాగే బోయరేవుల గ్రామంలో ఖాజన్న గౌడ్ అధ్వర్యంలో 20 కుటుంబాలు తెదేపాలోకి చేరారు. పార్టీలో చేరి వారు మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో చంద్రబాబు హామీలను ప్రజలలోకి తీసుకొని వెళ్ళి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. అయా కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# శ్రీశైలంలో స్పీడ్ పెంచిన.. సైకిల్ రాజకీయం..!

: టిడిపి అభ్యర్థి బుడ్డా సమక్షంలో కొనసాగుతున్న భారీ వలసలు
: వైసిపిలో ఈరోజుటి వరకు విమర్శలు చేసిన నేతలను నమ్ముతున్న అధినేత
: బుడ్డా గెలుపు కోసం అభిమానంతో తరలి వస్తున్న పార్టీ చేరికలు

**ఆత్మకూరు మార్చి25,ప్రభాతవార్త:** శ్రీశైలంలో స్పీడ్ పెంచిన సైకిల్ రాజకీయానికి వైసిపి వేడిమికి నెమ్మదిగా తిరుగుతున్న ఫ్యాన్‌గాలికి దిక్కుతోచడం లేదు. టిడిపి అభ్యర్థి బుడ్డా సమక్షంలో నియోజకవర్గంలో భారీ వలసలు కొనసాగుతున్నప్పటికి మరో వైపు వైసిపి పార్టీ ఆదినేత నియోజకవర్గంలో అసంతృప్తుల రాజకీయంను కొనసాగిస్తున్నారు. వైసిపిలో ఈరోజుటి వరకు పార్టీ ఆదినేతను విమర్శలు చేసిన నేతలను నమ్ముతున్న ఆదినేత మళ్లీ వెన్నుపోటు రాజకీయాలు తప్పడం లేదంటూ రాజకీయ విశ్లేషకులు, మేదావులు వాపోతున్నారు. తెలుగుదేశం పార్టీలో బుడ్డా గెలుపు కోసం నియోజకవర్గంలో అభిమానంతో ప్రజలు తరలి వస్తూ పార్టీ చేరికలు కొనసాగేందుకు ఉపందుకున్నాయి. గత రెండు సంవత్సరాల పాలనలో సర్పంచ్‌లు గెలచిన్న ప్పటికి గ్రామీణ ప్రాంతాలలో ఒక రూపాయి అభివృద్ధి పనులు చేపట్టలేదని వైసిపి పార్టీ సర్పంచ్‌లు విమర్శలు చేస్తున్నారు. గత ఐదు రోజుల క్రితం శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలపరిధిలోని సిద్దాపురం గ్రామానికి చెందిన పీట్ల వెంకటరమణ, వైసిపి పార్టీనీ వీడి టిడిపి కండువ కప్పుకోవడంతో మరి కొందరు సర్పంచ్‌లో కొంత ఆలోచనకు తెరవేశారు. అతి త్వరోలనే తెలుగుదేశం పార్టీలో గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, కౌన్సిలర్లు పార్టీలో చేరికలు కొనసాగించేందుకు రంగం సిద్దం చేశారు. వైసిపిలో అంత ర్గత రాజకీయాలు కొనసాగుతున్నప్పటికి తికమక పెట్టే నేతలతో రాజకీయాలు చేయడం అదినేతకు తలనొప్పిగా మారిందని చెప్పవచ్చు. ఇలాంటి రాజకీయాలతో తెలుగుదేశం పార్టీలో సైకిల్ స్పీడ్ మరింత వేగంగా మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పెంచడంతో నాయకులు, కార్యకర్తలో ఉత్సహం పెరిగింది. నియోజకవర్గంలో వైసిపి పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపిస్తూ ప్రజా ఆదరణతో ఉండే నాయకులను ఎంచుకోని పార్టీలో చేరికలు గత నాలుగు నెలల నుంచి భారీ వలసలు కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలో అతి త్వరలోనే ఎంపిపిలు, జడ్‌పిటిసిలు గ్రామ సర్పంచ్‌లతో పాటు మరి కొందరు పార్టీలో చేరికలు కొనసాగేందుకు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు స్వచ్చందంగా తెలుగు దేశం పార్టీలోకి సిద్దమవుతున్నారు. నియోజక వర్గంలో తాజాగా జరుగుతున్న రాజకీయాల పరిణామాల దృష్య అధికార, ప్రతిపక్ష పార్టీలలో విమర్శలు జరగడం సర్వసాదరణం అయితే వైసిపి పార్టీలో కొందరు పనికట్టుకోని తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ ఈరోజు వరకు తమ పార్టీ ఆదినేతను విమర్శలు చేస్తునే వచ్చారు. పార్టీ ఆదినేతపై విమర్శలు చేసేవారే మళ్లీ పార్టీలో చేరి సరికొత్త రాజకీయాలకు తెరవేసేందుకా లేక ఆ పార్టీ ఆదినేతను వెన్నుపోటు రాజకీయాలు చేసేందుకు రహస్య రాజకీయ మర్మం ఏమిటో అధికార పార్టీ నేతకు నేటికి అర్థం కావడం లేదు. పార్టీ ఆదినేత ఓటమి చెందితే దీనికి అంతటికి కారకులు అసమతి, అసంతృప్తి నేతలనే చెప్పవచ్చు. ఏదిఏమైన్నప్పటికి శ్రీశైలం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ పెంచుతూ తమదైన శైలిలలో మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చేస్తున్న రాజకీయానికి ఫ్యాన్ నెమ్మదిగా తిరగడం మొదలైందని పలువురు రాజకీయ విశ్లేషకులు విమర్శిస్తున్నారు.

## ఇంతకు ఆస్పరిలో..ఏమి జరిగింది..!?

ప్రశ్నించుకుంటున్నారు. ఈ సందర్భంగా సిఐ హనుమంతప్ప మాట్లాడుతూ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు ఆపోజిట్‌లో ఉన్న సుబ్బారెడ్డి బొరుగుల బట్టిలో కాంపౌండ్ లోపల పదునైన ఆయుధంతో మనిషిని పొడిచినప్పుడు కనిపించే రక్తపు బొట్టులు ఎలా ఉంటాయో అలాగే ఉన్నాయన్నారు. అలాగే చేతి హస్తముతో కూడిన రక్తపు మరకలు కూడా కనిపిస్తున్నాయని అక్కడి నుండి పక్కనే ఉన్న మేరీ మాత చర్చి వెనకాల రక్తపు మడుగు కనిపిస్తుందన్నారు. అక్కడచీపురుతో ఆ రక్తాన్ని శుభ్రం చేసే ప్రయత్నం చేసినా ఆనవాళ్లు,సోపు కూడా ఉందన్నారు. ఈ రక్తపు మరకలు అనుమానస్పదంగా కనిపిస్తుండడంతో జిల్లా పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కేంద్రం నుండి డాగ్ స్క్వాడ్,ఫింగర్ ప్రింట్ క్రైం బ్రాంచ్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి అక్కడ ఉన్న రక్తపు నమూనాలను సేకరించి ల్యాబ్‌కు తీసుకెళ్లడం జరిగిందన్నారు. సంఘటన ఏదైనా విచారణలో తెలుతుందని అలాంటిది ఏదైనా జరిగి ఉంటే నింధితుల కోసం అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతున్నామని సిఐ హనుమంతప్ప వెల్లడించారు.

## టీడీపీని వీడి వైసీపీలో చేరిన మైనార్టీ నాయకులు



**బనగానపల్లె, మార్చి25,ప్రభాతవార్త:** 2014 నుండి 2019 వరకు టీడీపీ పార్టీలో చేసిన క్రియాశీలక కార్యకర్త సునార్ ఆసిఫ్ సోమవారం వైఎస్సార్‌సీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆసిఫ్‌ను బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి, వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఇస్మాయిల్(దర్గా ఏ గఫారియా) వైసీపీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునార్ ఆసిఫ్ మాట్లాడుతూ బీసీ జనార్ధన్‌రెడ్డి విధివిధానాలు నచ్చక 2019 నుండి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నట్లు సునార్ ఆసిఫ్ తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై వైసీపీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహీద్ ఉసేన్, సెక్రటరీ ఖాజామొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జన సైనికుడు రామగురువాచారికి ఆర్థిక సహాయం చేసిన కోఆర్డినేటర్



**బనగానపల్లె, మార్చి25, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన జన సైనికుడు కమ్మర రామగురువాచారి ఇటీవల ప్రమాదంలో గాయపడ్డారు. ఈ సమాచారం తెలుసుకున్న బనగానపల్లె నియోజకవర్గం కో ఆర్డినేటర్ పత్తి సురేష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం జనసేన నాయకులు గుర్రప్ప, నాగప్రసాద్, చంద్రశేఖర్, ప్రసాద్, విజయ్, కిట్టులు బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం జనసైనికుడు రామగురువాచారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు ప్రమాదానికి గల కారణాలను, ఆరోగ్య పరమైన ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పత్తి సురేష్‌బాబు మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసైనికుల కోసం క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియను తీసుకువచ్చారని దాని ద్వారా ఆచారికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జనసైనికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తీసుకువస్తే పార్టీ తరుపున పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## ఎన్నికల ఈవిఎంలపై అధికారులు అవగాహన కల్పించుకోండి

: శ్రీశైలం ఎన్నికల ప్రత్యేకాధికారిణి సుధారాణి

**ఆత్మకూరు మార్చి25,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో ఎన్నికల ఈవిఎంలపై అధికారులు, తప్పని సరిగ్గా ఓటరులకు అవగాహన కల్పించే విదంగా ముందుండాలని ఎన్నికల ప్రత్యేక అధికారిణి సుధారాణి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కరివేన సమీపంలో డిపాల హైస్కూలులో ఎన్నికల ఈవిఎంల భద్రత కేంద్రంలో నియోజకవర్గ స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఈవిఎంల ద్వారా ఓటరులు తమ ఓటు హాక్కును వినియోగించుకునేందుకు అన్ని విదాలుగా ఎన్నికల అధికారులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ఎన్నికలను 100కు 100శాతం ఓటు హాక్కును వినియోగించుకునే విదంగా ఓటరులకు అవగాహన కల్పించడంలో అధికారులే ప్రధాన పాత్ర వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ఎన్నికల అధికారులు, తహాశీల్దారులు, విఆర్‌ఓలు, విఆర్‌ఏలు, వివిదశాఖల అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## తిమ్మనాయునిపేట వద్ద వాహనాల తనిఖీ

- 60 లీటర్ల నాటుసారా పట్టివేత
- ఇద్దరు అరెస్ట్ రిమాండ్
- ఒకరి పై కేసు నమోదు : సెబ్ సీఐ జోగేంద్ర



**బనగానపల్లె,మార్చి25,ప్రభాతవార్త:** నంద్యాల సెబ్ ఏఎస్పీ ఆదేశాల మేరకు బనగానపల్లె సెబ్ సీఐ వై.జోగేంద్ర, డీటీఎఫ్ సీఐ విజయ్‌కుమార్‌లు తమ సిబ్బందితో కలిసి కొలిమిగుండ్ల మండలం తిమ్మనాయునిపేట గ్రామం వద్ద సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ జోగేంద్ర మాట్లాడుతూ ఈ తనిఖీల్లో తిమ్మనాయునిపేటకు చెందిన గాజుల ఉసేన్‌బాషా 30 లీటర్ల నాటుసారా తరలిస్తు పట్టుబడ్డారు. సదరు సారాను స్వాధీనం చేసుకుని ముద్దాయిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ జోగేంద్ర తెలిపారు. అనంతరం కోటపాడు వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా జి.పెద్దదస్తగిరి తన ఇంటి వద్ద 30 లీటర్ల నాటుసారాతో పట్టుబడడంతో ఇతన్ని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అలాగే పిక్కలపల్లెతండా వద్ద 30 లీటర్ల నాటుసారాను సీజ్ చేసి పారిపోయిన ముద్దాయి కాట్రవత్ మంగు నాయక్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐలతోపాటు ఎస్ఐలు పోతులయ్య, మోహన్‌కృష్ణ, సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాలంటీర్లను టెర్రరిస్టులుగా పోల్చడం సరికాదు



**వెల్దుర్తి, మార్చి25, ప్రభాతవార్త :** లంచం తీసుకోకుండా ప్రజలకు ఇంటి వద్దకు సంక్షేమపథకాలు అందించిన వాలంటీర్లను టెర్రరిస్టులుగా పోల్చడం శ్రీకాళహస్తి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డికి తగదని వెల్దుర్తి మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన వైకాపా నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రజలకు మంచి జరిగితే తెదేపా సహించలేదన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే వాలంటరీ వ్యవస్థను తీసేస్తామని, మరోసారి కొనసాగిస్తామని చంద్రబాబునాయుడు మాట్లాడిన విషయం గుర్తుచేశారు. తెదేపా ఎప్పుడు ఎలా మాట్లాడుతుందో వారికే తెలియడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ వైకాపా మండల కన్వీనర్ జి.యస్.ఆరిఫ్, నాయకులు అనిల్‌రెడ్డి, దేవరాజు, రమేష్, రాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## తేదేపాలోకి భారీగా చేరికలు

- టీడీపీకి రోజు రోజుకు పెరుగుతున్న ప్రజల ఆదరణ
- మాజీ ఎమ్మెల్యే బీసీ సమక్షంలో టీడీపీలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు



**బనగానపల్లెరూరల్, మార్చి25, ప్రభాతవార్త:** మరో 50 రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బనగానపల్లె నియోజకవర్గంలో టీడీపీకి రోజు రోజుకు ప్రజల ఆదరణ పెరుగుతుంది. ఇందులో భాగంగా మండలంలోని ఫతేనగరం గ్రామానికి చెందిన అక్కన్నగారి గంగన్న కుమారుడు రమేష్, పుల్లెమ్ యల్ల కృష్ణ, చెన్నారెడ్డి, గుండు మద్దయ్య, పుల్లెమ్ గోపాల్, పర్లపాటి శివుడు, భాస్కరయ్య, రాజు, నారాయణ, శీలన్న, రమణయ్య, దిబ్బమడుగు తిమ్మరాజు, కొమ్ము తిమ్మరాజు, కొమ్ము రమేష్, కొమ్ము రాముడు, పుల్లయ్యగారి మహేష్‌లతోపాటు మరో 16 కుటుంబాలు సోమవారం బనగానపల్లెలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలో వైకాపాను వీడి తేదేపాలో చేరారు. అలాగే బనగానపల్లె పట్టణం కరెంటీ ఆఫీస్ ఏరియాకు చెందిన వైకాపా నాయకులు మస్తాన్, హరినాథరెడ్డి, చిన్న అబ్దుల్లా, రామాంజనేయులు, షబ్బీర్, ఖాదర్‌బాషా, వలి, పెద్ద అబ్దుల్లా, ఖాసీంవలి, ఫకూర్‌బాషా, సాధిక్‌వలి, పెద్దమస్తాన్, వడ్డె మధు, షేక్షావలి, మాలిక్‌బాషా, మౌలాలి, కమల్‌బాషా, ఖాజావలి, నాగరాజు, భూపాల్, వెల్డింగ్ సత్తార్, అలీఉసేన్, అమీర్‌బాషా, కాట్రెట్ నాగిరెడ్డి, రాజేష్, శివకృష్ణ, మధు, శివ, విజయవర్ధన్ లతోపాటు మరో 45 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలో వైకాపాను వీడి తేదేపాలో చేరారు. ఈ మేరకు పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డిలు స్వయంగా తేదేపా కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తేదేపాలో చేరిన వారు మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్‌రెడ్డిలను గెలిపించుకోవడమే తమ ధ్యేయమని వారు తెలిపారు. అలాగే తేదేపా ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతోనే నిజమైన సంక్షేమంతోపాటు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నమ్మి తేదేపాలో చేరడం జరిగిందని వారన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటు అభివృద్ధి ఇటు సంక్షేమం సాధ్యమవుతుందని మనమందరం కలిసికట్టుగా పనిచేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంతేకాకుండా పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి ఏ కష్టమొచ్చినా తాము అండగా ఉంటామని అలాగే ప్రతిఒక్కరికి సముచి స్థానం కల్పిస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు, కార్యకర్తలు, బీసీ కుటుంబ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎన్నికల సమయంలో శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా

: 15 గ్రామ పంచాయతీలు 10 మజార గ్రామాలలో పర్యవేక్షణ
: నాటుసారా, బెల్టుషాపులపై ఎప్పటికప్పుడు తనీఖీ
: ఘుర్షణ వాతవరణం గ్రామీణ ప్రాంతాలలో అవగాహాన
: వేంపెంట, వాడాలతో పాటు మరికొన్ని గ్రామాలలో పోలీసుల కవాతు
: ప్రశాంతమైన వాతవరణంలో ఎన్నికలను జరుపుకునేందుకు సహకరించండి
: గత రెండేళ్ళ నుంచి పోలీసు స్టేషన్ పరిధిలో నేరచరిత్ర లేదు
: పాములపాడు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ గుజ్జల ఆశోక్



**ఆత్మకూరు మార్చి25,ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంతాలలో శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా ఉంచి గ్రామీణ ప్రాంతాలలో ప్రశాంతమైన వాతవరణంలో ఎన్నికలను జరుపుకునేందుకు ప్రజలు సహకరించే విదంగా ముందుకు వెళ్లాలి. ముఖ్యంగా మండలంలో నాటుసారా, బెల్టుషాప్‌లు ఇతర ఆసాంఘిక శక్తులపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఘర్షణ వాతవణం నెలకొన్న గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించే విదంగా పోలీసుశాఖ పనిచేస్తుందని పాములపాడు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ గుజ్జల ఆశోక్ పేర్కొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారి శ్రీనివాసరావు, ఆత్మకూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగభూషన్ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాలలో ప్రతి రోజు పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని అన్నారు. వేంపెంట, వాడాల గ్రామాలలో గతంలో అదికంగా శాంతిభద్రతాలకు ఇబ్బందిగా ఉండేదని గుర్తు చేశారు. గత రెండు సంవత్సరాల నుంచి విధులు నిర్వహించడంతో ఈ రెండు గ్రామాలలో నేరచరిత్ర తగ్గుముఖం పట్టిందని గుర్తు చేశారు. ఒక్కప్పుడు మావోయిస్టుల ప్రభావిత గ్రామాలపై పోలీసులు ప్రత్యేక నిఘా సారించే వారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు కావడంతో పాములపాడు మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీలు, 10 మజార గ్రామాలతో పాటు 25 గ్రామీణ ప్రాంతాలలో పోలీసు బందోబస్తూ మద్య ప్రజలకు అవగాహన కార్యక్రమాలతో పాటు పోలీసు కవాతు ర్యాలీలు, నిర్వహిస్తున్నామని వివరించారు. ఏవైన సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకోని రావాలని తెలిపారు. ఎన్నికల సమయంలో అనవసరంగా గొడవలు పడుతూ ఘర్షణకు పాల్పడితే కఠినమైన చట్టాలతో ఎన్నికల సమయంలో చర్యలు తీసుకోక తప్పదని ఘాటగా హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు, నాటుసారా, బెల్టుషాపులు, రేషన్ మాఫియా, పేకట, మట్కా ఇతర ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాస్తూ అక్రమ సంపాదనకు పాల్పడితే కఠినాంతరమైన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేయక తప్పదని హెచ్చరించారు. ఏవైన సమస్యలుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చే విదంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. మండలంలో ప్రజలు, రాజకీయ నాయకులు తప్పని సరిగ్గా ర్యాలీలు, అవగాహన సదస్సులు ఇతర ప్రచారాలపై పోలీసులు ఇచ్చిన అనుమతులతో కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. లేని పక్షంలో ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఉల్లంఘన క్రింద కేసులు బనాయించక తప్పదని వివరించారు.

## హజరత్ జహీరుద్దిన్ జన్మదిన వేడుకల సందర్భంగా.. బ్రెడ్లు,పండ్ల పంపిణీ చేసిన కాటసాని ఓబుళరెడ్డి



**బనగానపల్లె, మార్చి25, ప్రభాతవార్త:** కమలాపురం దర్గా గఫారియా హజరత్ జహీరుద్దిన్ షా ఖాద్రీ రహమతులై జన్మదిన వేడుకల సందర్భంగా హజరత్ జహీరుద్దిన్ ఖాద్రీ శిష్య బృందం ఆధ్వర్యంలో సోమవారం బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, వృద్దుల ఆశ్రమంలో బ్రెడ్లను, పండ్లను బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పారాగాన్ వహబ్, పాంషా, ఖాజా మొహిద్దీన్(చౌదరి), రబ్బానీ, సెక్రటరీ ఖాజా మొహిద్దీన్, బజాజ్ షోరూమ్ ఖాజా, కూరగాయల మార్కెట్ ఖలీల్, శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలంలో ఘనంగా హోలి సంబరాలు



**వెల్దుర్తి, మార్చి25, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో సోమవారం హోలి పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. యల్.తాండలో తాండవాసులు రంగులు చల్లుకొని ప్రత్యేకమైన వస్త్రధారణతో నృత్యం చేశారు. అదేవిధంగా రత్నాపల్లి ఇటుకల బట్టీలలో కూలీలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలి సంబరాలు చేసుకున్నారు. ఇటుకల బట్టీ యజమానులు సైతం వారితో కలిసి రంగులు పూయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇటుకల బట్టీ యజమానులు రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర మోట్‌సైకిల్‌ల దొంగ అరెస్టు

- మోటర్‌సైకిళ్ల చోరిని ఛేదించిన వెల్దుర్తి పోలీసులు..
- స్పెషల్‌బ్రాంచ్ హెడ్‌కానిస్టేబుల్ ఖాజాహుస్సేన్‌ను అభినందించి కర్నూలు జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్...
- ఒకరి అరెస్టు, ఇద్దరు పరారీ, 16 ద్విచక్రవాహనాలు స్వాధీనం..వీటి విలువ రూ.6లక్షల 40వేలు..



**వెల్దుర్తి, మార్చి25, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్ ఆదేశాల మేరకు పత్తికొండ సబ్‌డివిజన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి సూచనలతో వెల్దుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి సిబ్బందితో కలిసి కర్నూలు స్పెషల్ బ్రాంచ్ పోలీస్ అధికారుల సమాచారం మేరకు క్రిష్ణగిరి మండలం ఎరుకలచెరువు గ్రామంలో ఒక షెడ్డులో దాచిన దొంగిలించబడిన మోటర్‌సైకిల్‌ను సోమవారం గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం మాధవరం గ్రామానికి చెందిన దర్శినేని నాగభూషణ్ అంతరాష్ట్ర మోటర్ సైకిల్ దొంగను అరెస్టు చేసి విచారించగా అనంతపురం టౌన్, నంద్యాల జిల్లా నందివర్గం, నందికొట్కూరు, వెల్దుర్తిలో ఇతర జిల్లాల నుంచి దాదాపు 16 మోటర్‌సైకిళ్లు దొంగిలించి ఇక్కడ దాచిపెట్టారు. వీటిని అమ్మేందుకు ఎరుకలచెరువు గ్రామానికి చెందిన అశోక్, డోన్ మండలం రేకుల కుంట గ్రామానికి చెందిన వెంకటేష్‌లతో కలిసి అమ్మేందుకు పథకం రచించినట్లు విచారణలో తేలింది. అరెస్టు అయిన నాగభూషణ్‌ను కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వాహన యజమానులకు కోర్టు అనుమతితో అందజేస్తామన్నారు. వెంకటేష్, అశోక్‌లు పరారీలో ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ అంతరాష్ట్ర మోటర్ సైకిళ్ల దొంగతనం సమాచారం ఇచ్చిన ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ ఖాజాహుస్సేన్‌కు సిఐ సురేష్‌కుమార్ నగదు రివార్డును అందించారు. గత నెల 2వ తేదిన అమకతాడు టోల్‌ప్లాజా వద్ద ఓ ప్రైవేట్ బస్సులో 4కోట్ల 50 లక్షల నగదు(బంగారు, వెండి, ఆభరణాల)తో పట్టుకునేందుకు ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ ఖాజాహుస్సేన్ కీలకపాత్ర వహించారు. ఖాజాహుస్సేన్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ అభినందించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుల్స్, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టిడిపిలోకి 25 కుటుంబాలు చేరిక



**ఆళ్లగడ్డ, మార్చి 25, ప్రభాతవార్త:** రుద్రవరం మండలం ఆలమూరులో చింతకుంట్ల శేఖర్‌రెడ్డి (వాసు) ఆధ్వర్యంలో మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, భార్గవ్‌రాంల సమక్షంలో సోమవారం అలంపూర్ గ్రామానికి చెందిన 25 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన నీలి సంజీవ కుమార్, రంగనాయకులు, రమణయ్య, చాపల వుశేని, చాపల మాబాష, తెలుగు బాలకృష్ణ, తెలుగు వెంకటేశ్వర్లు, దూదేకుల పీరయ్య, ఉప్పు గోపాల్, దూదేకుల దస్తగిరి, కొర్రపాడు చిన్నసుబ్బరాయుడు, బి మురళీ, నీలి మురళీ, నీలి చిన్నసంజీవరాయుడు, ఈడిగ బాలుగ్రం తదితరులకు మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ పార్టీ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈకార్య క్రమంలో టిడిపి నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు. అనంతరం ఆళ్లగడ్డ టిడ్కో గృహా సముదాయంలో పర్యటించి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరించి స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. టిడిపిని గెలిపించాలని అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె తెలిపారు.

## టిడిపి వస్తే అన్నివర్గాలకు మేలు జరుగుతుంది



**కర్నూలు న్యూసిటి, మార్చి 25, ప్రభాతవార్త:** టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కల్లూరు అర్బన్ 20వ వార్డు శ్రీనగర్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అర్బన్ కన్వీనర పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, అర్బన్ నాయకులు పల్లె రఘునాథ్‌రెడ్డి, మాంద్ర సీమ ప్రసాద్‌రెడ్డి, పెరుగు దుర్గా ప్రసాద్‌రెడ్డి, వంగాల జనార్ధన్, విజయ్ యాదవ్, రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసి అధ్యక్షులు శ్రీరాములు, నవ్యాంధ్ర జేఏసి అధ్యక్షుడు అయ్యస్వామి, టీచర్ జగదీష్, వార్డు కార్యకర్తలు లక్ష్మణ్, బాక్సర్, విజయ్, సుధాకర్, కృష్ణ, సుదర్శన్‌రెడ్డి, మహిళలు, వసుంధర, సువర్ణ, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షమం కోసమే సూపర్ సిక్స్ పథకాలు

- తెదేపా రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి



**నంద్యాల, 25 మార్చి, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీవర్గాలతో పాటు ఇతర వర్గాల సంక్షేమం కోసమే తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టిందని అధికారంలోకి రాగానే అమలు చేయడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధం ఉందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని డేనియల్‌పురం సమీపంలోని డబురాల మసీదు సమీపంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గిరిజన సమైక్య సమ్మేళనం నిర్వహించారు. సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మాఫియాల రాజ్యం నడుస్తోందని ల్యాండ్, స్యాండ్, వైన్, మైన్స్, డ్రగ్స్, ఎర్రచందనం, ఎర్రమట్టి, సబ్సిడీ బియ్యం మాఫియాలు ప్రభుత్వ అండతో చెలరేగిపోతున్నారని ధ్వజమెత్తారు. వైకాపా నాయకుల భూదాహానికి, రెవిన్యూ అధికారుల చేతివాటానికి నంద్యాల పట్టణంలో ప్రభుత్వ స్థలాలు, భూములు కబ్జాకు గురవుతున్నాయని అక్రమాలకు పాల్పడిన అధికారులను ఎవరిని వదిలిపెట్టబోమన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు, నాయకులు నంద్యాల ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఫరూక్‌ను, ఎంపి బైరెడ్డి శబరితో పాటు జిల్లా పరిధిలోని నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించుకోవడానికి అందరూ సమైక్యంగా కృషి చేద్దామని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, ఎంపి అభ్యర్థి డా.బైరెడ్డి శబరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్, బీజేపీ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న జరిగే మేమంతా సిద్ధం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, మార్చి25, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు బనగానపల్లె పట్టణ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, బూత్ కమిటీ కన్వీనర్ల సభ్యులతో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకలు కాటసాని ప్రసాదరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 28వ తేదిన నంద్యాలలో జరగబోయే మేమంతా సిద్ధం కార్యక్రమానికి వైసీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు, వైసీపీ అభిమానులు, కాటసాని అభిమానులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే మే 13వ తేదిన జరగబోయే పోలింగ్ రోజున వైసీపీ శ్రేణులు కష్టపడి ప్రజలు ఓటుహక్కును వినియోగించుకోనేలా కృషి చేయాలని కోరారు. వైసీపీ అధికారంలోకి రావాలంటే క్షేత్రస్థాయిలో కార్యకర్తలే మూలస్తంభాలని అలాంటి కార్యకర్తలు యుద్ధంలో సైనికుల వలే పనిచేసే సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరు తమకు కేటాయించిన బూత్‌లల్లో ప్రతి రోజు ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేసి వైసీపీ ఎందుకు ఓటు వేయాలనే విషయాన్ని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికమంత్రి అభివృద్ధి యజ్ఞంలో అందరం భాగస్వాములుగా ఉన్నాం

-పదవుల కోసం మంత్రిని విమర్శించడం సరికాదు
-వైసీపీలో కొనసాగే ప్రతిఒక్కరికి గుర్తింపు లభిస్తుంది
-రాజకీయ సమీకరణాల్లో కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తప్పవు
-టిడిపి అధినేత సుబ్బారెడ్డికి సీటు ప్రకటించి కోట్లకు ఇవ్వడం మోసమేనా?
-ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి



**బేతంచెర్ల, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన తలపెట్టిన అభివృద్ధి యజ్ఞంలో అందరం భాగస్వాములమై నడుస్తున్నామని పదవుల కోసం ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాజీ ఎంపీటిసి బుగ్గన ప్రభాకర్‌రెడ్డి మోసం చేశారని విమర్శించడం సరికాదని ఇలా అయితే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు డోన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుబ్బారెడ్డిని ప్రకటించి కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డికి సీటు కేటాయించడం మోసమేనా అని ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, ఉర్దు అకాడమీ డైరెక్టరు ముర్తుజావలి ఇతర నాయకులతో కలిసి ఆయన విలేఖరులతో మాట్లాడారు. బుగ్గన సోదరుడు మాజీ ఎంపీటిసి బుగ్గన ప్రభాకర్‌రెడ్డి 24వ తేదిన టిడిపిలో చేరుతూ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌ను కలియుగ దైవం సాక్షిగా బేతంచెర్ల మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇస్తానని మాటిఇచ్చి మోసం చేశాడన్నది వాస్తవం కాదన్నారు. ఆర్థికమంత్రి దైవదర్శనానికి వెళ్తుండగా ఆయన వెంట వెళ్లిన ప్రభాకర్‌రెడ్డి తనకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని అడగ్గా అవకాశం వుంటే చుస్తామని చెప్పిడం జరిగిందన్నారు. అయితే రాజకీయ సమీకరణాల్లో భాగంగా కఠిన నిర్ణయాలు అవసరమైన మేరకు ఆ పదవి ఇవ్వలేకపోవడం జరిగిందన్నారు. అందుకు బదులుగా ప్రముఖ వైష్ణవ క్షే త్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి ఆలయ ఛైర్మన్‌గా పదవి ఇస్తామని ప్రతిపాదన చేయగా రెండు పర్యాయాలు (నాలుగుసంవత ్సరాలు)కావాలని డిమాండ్ చేసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇలా పోల్చుకుంటే రెండు సంవత్సరాల క్రితమే డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ధర్మవరం సుబ్బారెడ్డిని బహిరంగంగా ప్రకటించిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు చివరిలో కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డికి సీటు కేటాయించలేదా ఇది రాజకీయ సమీకరణాల్లో భాగం కాదా అని ప్రశ్నించారు. మాట ఇస్తే మాట తప్పని ఆర్థికమంత్రి బుగ్గనపై ఆరోపణలు చేయడం బాధకరమని ఆయన అన్నారు. ఇకనైనా వాస్తవాలతో కూడిన ప్రకటనలు ఇవ్వాలని హితవు పలికారు. ఈసమావేశంలో ఎద్దుల సురేంద్రనాథ్‌రెడ్డి, గూని నాగరాజు, సొసైటి డైరెక్టరు రుద్రవరం నారాయణ, గోరుమాన్‌కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేష్‌రెడ్డి తదితరులున్నారు.

## కురువ వీధిలో సొంత నిధులతో డ్రైనేజీ పూడికతీత పనులు



**పెద్దకడుబూరు, మార్చి 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక కురువ వీధిలో డ్రైనేజీలు పేరుకుపోయినా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో కాలనీవాసులు సొంతంగా నిధులు వేసుకుని కూలీల చేత డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికను తీయించారు. తమ కాలనీలో పారిశుద్ధ్యం లోపించి చెత్తాచెదారంతో పూడిక పేరుకుపోయినా ఎవ్వరు పట్టించుకోవడం లేదని ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేక కూలీలను పెట్టి పూడికను తీయించుకున్నామన్నారు. భవిష్యత్తులోనైనా తమ కాలనీపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని పలువురు కాలనీవాసులు కోరారు.

## చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ

**హొళగుంద, మార్చి 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మార్లమడికి చెక్‌పోస్టు వద్ద సోమవారం వాహనాల తనిఖీ నిర్వహించినట్లు హొళగుంద ఎస్ఐ పెద్దయ్య నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల దృష్ట్యా అక్రమ మద్యం డబ్బులపై ఈ తనిఖీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఎవరైనా అక్రమ మద్యం మరియు డబ్బులపై అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో సాధారణ ఎన్నికల దృష్ట్యా అన్ని గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగి ఓటరుకు ఇబ్బందులు తలెత్తకుండ చూస్తామన్నారు. ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు తమ పోలీస్ సిబ్బందికి సహకరించాలని వారు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే బీసీ సమక్షంలో తేదేపాలో చేరిన కొండపేటవాసులు



**బనగానపల్లెరూరల్, మార్చి25, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం పట్టణంలోని కొండపేట ఏరియాకు చెందిన పసుపల ఉసేని, సయ్యద్ హసన్, నాగ లింగమయ్య, సయ్యద్ రాజా అబ్బాస్, సయ్యద్ సజ్జాద్ ఉసేన్, సయ్యద్ సాబీర్ ఉసేన్, సయ్యద్ ఎగ్బాల్ ఉసేన్, పసుపల నాగన్న, సయ్యద్ మునీర్ ఉసేన్, టంగుటూరి సురేంద్ర, సయ్యద్ సార్జా ఉసేన్, మీర్జా ముర్తుజాఅలీ, మీర్జా ముజాహిద్దీన్ అలీ, మీర్జా ముస్తఫాతోపాటు మరో 14 కుటుంబాలు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో తేదేపాలో చేరారు. ఈ మేరకు పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి స్వయంగా తేదేపా కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి సముచితస్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తేదేపాలో చేరిన వారు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని విమర్శించారు. కావునా రా ష్ట్ర భవిష్యత్తు నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని అలాగే బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి బిసి జనార్దన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని నమ్మి తేదేపాలో చేరడం జరిగిందని వారన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీ జనార్దన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని బనగానపల్లె గడ్డ పై తేదేపా జెండాను ఎగురవేయడమే తమ లక్ష్యంగా పనిచేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు, కార్యకర్తలు, బీసీ కుటుంబ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక అక్రమ మద్యంకు అడ్డుకట్ట వేస్తాం

**ఆలూరు, మార్చి 25, ప్రభాతవార్త :** కర్ణాటక అక్రమ మద్యంకు అడ్డుకట్ట వేస్తామని స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య అన్నారు. సోమవారం ఆలూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న చెక్‌పోస్టులను కర్ణాటక నుంచి వచ్చే వాహనాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్‌పోస్టులో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. నాన్ డ్యూటీ, పేడ్ మద్యం, నాటుసారా, బెల్టుషాపులపై దాడులు చేయాలన్నారు. ఎవరైనా కర్ణాటక అక్రమ మద్యం సరఫరా చేస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్ మెంట్ సూపరింటెండెంట్ వినోద్‌కుమార్, కర్నూలు సెబ్ డివిజినల్ టాస్ క్ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నరసప్పనాయుడు, ఆలూరు సెబ్ సిఐ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలి




**ఆదోని రూరల్, మార్చి 25, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె వెంకటేశులు, మండల కార్యదర్శి లింగన్నలు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో అనేక గ్రామాల్లో ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్ని గ్రామాల్లో శుద్ధి చేయని నీరు డైరెక్టుగా పంపింగ్ చేస్తున్నారని దీనివల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాలు వస్తున్నాయని శుద్ధి చేసిన మంచినీరు సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు తాగునీటి ఎద్దడి లేకుండ సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయాల ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వీరారెడ్డి, మండల కమిటీ సభ్యులు అయ్యప్ప, రామాంజ నేయులు, భాష, చిప్పతిక్కన్న, లక్ష్మన్న, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి వెళ్ళి అభివృద్ధి పనులను వివరిస్తాం

**ప్యాపిలి మార్చి25(ప్రభాతవార్త):** మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజల ఇంటివద్దకు వెళ్ళి ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తామని వైకాపా నాయకులు బోరెడ్డి రఘనాథ్‌రెడ్డి అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం యువజన సంఘాల నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బుగ్గ న చేసిన గెలిపించి అభివృద్ధి కొనసాగిద్దాం కార్యక్రమాని ్నన నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిపార్టీకి యువత కీలకమని, బుగ్గన గెలుపుకోసం యువజన విభాగాలు కృషి చేయాలని కోరారు. గత ఎన్నికలలో బుగ్గన 35వేల మెజారిటితో గెలిచారని, ఈసారి 50వేల మెజారిటితో ప్రజలు గెలిపిస్తారని స్పష్టం చేశారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని గుర్తు చేశారు. కమిటిలను ఏర్పాటు చేసి బుగ్గన చేసిన అభివృద్ధి పనులను కరపత్రాల ద్వార ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. మరోసారి బుగ్గనను గెలిపిస్తే డోన్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుంది తెలిపారు. ఈ సమావేశంలో మండల యువజన విభాగం అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షునిగా రమణ, అనిల్, నంద్యాల జిల్లా కురువ సంఘం అధ్యక్షునిగా మేకల ప్రవీణ్, రఘు, సోషల్ మీడియా కోకన్వీనర్ ప్రేమ్, మైనార్టీ నాయకుడు షాషా, ప్యాపిలి సోషల్ మీడియా కో కన్వీనర్ జాకీర్, కమతం పుల్లారెడ్డి,, మండల కన్వీనర్ విగ్గ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 28 నుంచి మోడల్‌స్కూల్‌లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు



**నంద్యాల విద్య, మార్చి 25, ప్రభాతవార్త:** 2024-25 విద్యాసంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత ్సరంలో రాష్ట్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో ప్రవేశానికి ఈనెల 28 నుంచి అన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. పదవతరగతిలో సాధించిన మార్కుల మెరిట్ రిజర్వేషన్ నిబంధనల అధారంగా ప్రవేశాలు కల్పిస్తామన్నారు. పాఠశాలలో ఆంగ్లమాధ్యమంలో మాత్రమే బోధన ఉంటుందన్నారు. ఈపాఠశాలలో విద్యను అభ్యసించేందుకు విద్యార్థుల నుంచి వారి తల్లిదండ్రుల నుంచి ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఓసి, బిసి, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు రూ.200లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150ల చొప్పున అన్‌లైన్‌లో ఫీజు చెల్లించి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 28 నుంచి మే 22వ తేది వరకు అన్‌లైన్‌లో స్వీకరిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 162 మోడల్‌స్కూల్స్‌లో ఎంపిసి, బైపిసి, ఎంఈసి, సిఈసి కోర్సుల్లో చేరేందుకు అర్హులన్నారు. ఎలాంటి ప్రవేశపరీక్ష ఉండదని మార్కుల మెరిట్ రిజర్వేషన్ అధారంగానే ప్రవేశాలు ఉంటాయన్నారు. మరిన్ని వివరాల కొరకు అయా మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్స్‌ను, ఎంఈఓ, డిఈఓ కార్యాలయాల్లో సంప్రదించాలని ఆయన అదేశించారు.

## సత్యనారాయణరెడ్డి మాతృమూర్తి మృతికి పలువురు నేతలు సంతాపం



**పగిడ్యాల, మార్చి 25, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం వైకాపా నాయకులు పల్లె సత్యనారాయణరెడ్డి మాతృమూర్తి పల్లె సరోజమ్మ (85) మృతికి పలువురు నేతలు సంతాపం తెలిపారు. పల్లె సత్యనారాయణరెడ్డి మాతృమూర్తి మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ అత్త సరోజమ్మ మృతి చెందిన సవాచారం తెలియడంతో సోమవారం పగిడ్యాలలోని పల్లె సత్యనారాయణరెడ్డి స్వగృహానికి వెళ్లి సరోజమ్మ భౌతిక కాయాన్ని సందర్శించిన మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి, ఎపి శాఫ్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, వైఎస్‌ఆర్‌సిపి నందికొట్కూరు ఇన్‌చార్జ్ ఎంఎల్ఏ అభ్యర్థి డాక్టర దారా సుధీర్, జిల్లా ఖో- ఖో అసోసియేషన్ ఛైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి, జెడ్పీటిసి పుల్యాల దివ్య, జూపాడుబంగ్లా జెడ్పీటిసి జగదీశ్వరెడ్డి, పీరుసాహెబ్ పేట సింగిల్‌విండో ఛైర్మెర్ తులసిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న, నందికొట్కూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ మల్లారెడ్డి, మాజీ వైస్ ఛైర్మెన్ రమేష్ నాయుడు, రాష్ట్రహౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి, గంగిరెడ్డిగారి చిట్టిరెడ్డి, పెద్దిరెడ్డి భూషిరెడ్డి, పండుగ జయరామిరెడ్డి, పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. పల్లె సరోజమ్మ మృతి సంతాపంతోపాటు పల్లె సత్యనాయారణరెడి ్డ, పల్లె అరుణమ్మ కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామపెద్దలు, ప్రజలు పల్లె సరోజమ్మకు చివరి సారిగా కన్నీటి వీడ్కోలు పలికారు.

## అఖిలప్రియ గెలుపు కోసం ప్రత్యేక ప్రార్థనలు



**చాగలమర్రి, మార్చి25, ప్రభాతవార్త:** మాజీ మంత్రి భూమా అఖిలప్రియ వచ్చే శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని మండలంలోని పెద్దవంగలి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ హజరత్ దస్తగిరిస్వామి వారికి చాగలమర్రి తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం ప్రత్యేక ఫాతేహాలను నిర్వహించారు. చాగలమర్రికి చెందిన యూనిట్ నాయకులు, 4వ ఎంపిటిసి ఇన్‌చార్జ్ జెట్టి నాగరాజు, టైలర్ ఖాదర్, కెఆర్‌కె రవి, గ్రామ నాయకులు దర్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెట్టి నాగరాజు మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిల ప్రియ భారీ మెజార్టీతో గెలుపొందాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే రా ష్ట్రంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్రం అభివృద్ధి చెందాలని కోరుకున్నామని వారు తెలియజేశారు. ఈ ఫాతేహాలు ఆ గ్రామ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మద్యం నాటుసారా స్థావరాలపై పోలీసుల విస్తృత దాడులు

-నలుగురు నిందితులు అరెస్టు
- 160 లీటర్ల నాటుసార 10 క్వార్టర్‌బాటిల్స్ స్వాధీనం



**బేతంచెర్ల, మార్చి 25, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో నాటుసారా తయారీ స్ధావరాలు, సరఫరా అక్రమ మద్యం అమ్మకాలపై సిఐ ప్రియతం రెడ్డి, ఎస్ఐ శివశంకర్ నాయకులు సిబ్బందితో సోమవారం విస్తృ దాడులు చేసి 160 లీటర్ల నాటుసారా, 10 క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకొని నలుగురు నిందితులను అరెస్టుచేశారు. ఇందులో భాగంగా సంకలాపురం గ్రామంలో నల్లబోతుల వెంకటరాముడు అనే సారా విక్రేతను అరెస్టుచేసి 50 లీటర్లు నాటుసార, జూటుపల్లె గ్రామంలో తవిసికొండ లక్ష్మీదేవిని అదుపులోకి తీసుకొని 50 లీటర్ల నాటుసార, బుగ్గానిపల్లె తాండలో దేశావత్‌నందా నాయక్‌ను అదుపులోకి తీసుకొని 50 లీటర్ల నాటుసారా, ముద్దవరం గ్రామానికి చెందిన మద్దయ్య వద్ద 10 క్వార్టర్‌బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని అరెస్టుచేసినట్లు సిఐ తెలిపారు. మొత్తంగా 160 లీటర్ల నాటుసారా 10 క్వార్టర్‌బాటిల్స్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు 150 లీటర్ల బెల్లం ఊట, ఒకసారా బట్టిని ధ్వంసం చేసినట్లు సిఐ తెలిపారు. ఈదాడుల్లో పోలీసులు చంద్రశేఖరప్ప, తిరుపాల్‌నాయక్, బాలవుశేని, గురుబాబు, రాజునాయక్, తిరుమలయ్య, శ్రీనివాసులు, సత్యమయ్య, రమేష్‌లు పాల్గొన్నట్లు సిఐ తెలిపారు.

## చిన్నకొపెర్లలో తెలుగుదేశం పార్టి తీర్థముపుచ్చుకున్న వైసిపి నాయకులు



**కోవెలకుంట్ల, మార్చి 25, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మండలంలోని చిన్నకొపెర్లలో చిన్నవెంకటసుబ్బారెడ్డి బుచ్చన్న సారథ్యంలో 7కుటుంబాలు తెలుగు దేశం తీర్థము పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన జడ్డుభూపాల్‌రెడ్డి, జడ్డు వెంకటరమణారెడ్డి జడ్డుపెద్దగోపాల్‌రెడ్డి, దూదేకుల గిరిబాబు దూదేకుల నజీరు, గొల్ల చిన్నవుశేని కుటుంబాలకు మాజీ యంయల్‌ఎ బిసి జనార్ధనరెడ్డి పార్టీ కండువ కప్పి పార్టీలోకి అహ్వానించారు. చిన్నకొపెర్ల చాలా చిన ్న గ్రామం అందులో అక్కడ గతంలోనే చాలా కుటుంబాలు టిడిపికి మద్దత్తుగా ఉన్నారు. వీరు కూడా చేరడముతో అక్కడ తెలుగు దేశం పార్టి బలం పెరిగింది.

## ముగిసిన న్యాయవాద సంఘం ఎన్నికలు



**పత్తికొండ, మార్చి 25, ప్రభాతవార్త**

పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కో ర్టు న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షులుగా బి రంగస్వామి ఎన్నికై ౖనట్లు ఎన్నికల అధికారి ఆవుల మైరా ముదు సోమవారం ప్రకటించారు. అధ్యక్ష పదవికి బి రంగస్వామి, ఎస్‌బి సూరజ్ నబి, వై శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్ష పదవికి జె రవికుమార్, జనరల్ సెక్రటరీ పదవికి హెచ్ మహేష్, కోశాధికారి పదవికి కె రాజశేఖర్ నాయుడు, సెక్రటరీ కం లైబ్రెరియన్ పదవికి పి వాసుదేవ నాయుడులు నామినేషన్లు వేశారు. అధ్యక్ష స్థానానికి మినహా మిగిలిన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. అధ్యక్ష స్థానానికి ఒకరు పోటీ నుంచి విరమించుకోవడంతో రంగస్వామి, శ్రీనివాసరెడ్డిల మధ్యనే పోటీ నెలకొంది. ఉత్కంఠభరితంగా సాగిన ఎన్నికల్లో న్యాయవాదుల ఓట్లు 97ఉండగా 91ఓట్లు పోలయ్యాయి. శ్రీనివాసరెడ్డిపై రంగస్వామి 16ఓట్ల మెజార్టీ ఆధిక్యంతో విజయఢంక మోగించారు. ఎన్నికల అధికారి అధ్యక్ష నియామక పత్రాన్ని నూతన అధ్యక్షుడు రంగస్వామికి అందచేశారు. నూతన అధ్యక్షుడు రంగస్వామికి పలువురు న్యాయవాదులు, జర్నలిస్టులు, వాల్మీకి సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిని నూతన కార్యవర్గాన్ని శాలువా, పూలమాలలు వేసి అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన న్యాయవాది సంఘం అధ్యక్షులు రంగస్వామి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తన విజయానికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు వై మధుబాబు, పి ప్రసాద్‌బాబులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ కొత్తగా 'నిర్మించే'నా..!



**మద్దికెర, మార్చి 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో ఎన్నో సంవత్సరాల నుండి కూరగాయల మార్కెట్ లేక రోడ్లపైనే కూరగాయల వ్యాపారం నిర్వహించేవారు. దీంతో వాహనాల రాకపోకలకు, ప్రజలకు ఎంతో ఇబ్బందికరంగా ఉండేది. నూతనంగా మార్కెట్ నిర్మింప చేయడానికి నాబార్డ్ రూ.15లక్షలు సహాయం చేయగా మాజీ సర్పంచ్ కొత్తపేట వెంకటేశ్వరరెడ్డి రూ.3లక్షలను విరాళంగా ఇచ్చారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ మార్కెట్ విస్తీర్ణంగా పెద్దగా ఏర్పాటు చేయాలనుకుని పనులు ప్రారంభించడం జరిగింది. మార్కెట్‌ను పోలీస్‌స్టేషన్ కాంపౌండ్ వరకు విస్తరింపచేసి పెద్దగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. అయితే ఇక్కడ ఒక చిక్కుముడి దాగి ఉంది. రెవెన్యూ అధికారుల శిక్షణ మరియు విడదీ కేంద్రం మధ్యలో ఉండటం వల్ల రెవెన్యూ అధికారులు ఆ భవనాన్ని కూల్చుడానికి వీలు లేదంటూ నిరసనలు తెలుపుతున్నారు. మరికొందరైతే ఇన్ని సంవత్సరాలు ఈ సమస్య ఉన్నప్పటికీ చూసిచూడనట్లుగా ఇప్పుడే మార్కెట్ నిర్మించే పనులు ప్రారంభించడం ఓట్లు కోసమా..గ్రామ అభివృద్ధి కోసమా..ఈ పనులు చేపడుతుండేది అని గ్రామంలో పలువురు చర్చించుకుం టున్నారు. ఏదిఏమైనప్పటికీ మార్కెట్ ఏ విధంగా నిర్మింపచేస్తారో వేచిచూడాలని పలువురు అంటున్నారు.

## జూపాడుబంగ్లా ఎస్సైగా లక్ష్మినారాయణ



**జూపాడుబంగ్లా, మార్చి 25, ప్రభాతవార్త:** జూపాడు బంగ్లా మండల ఎస్సైగా లక్ష్మినారాయణ సోమవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న మారుతిశంకర్ పధోన్నతిపై వెళ్ళడంతో ఆయన స్తానంలో కర్నూలు నుండి బదిలిపై లక్ష్మినారాయణ ఇక్కడికి వచ్చారు. ఈ సంధర్భంగా ఎస్సై మాట్లాడుతు మండలంలో ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కేసులు నమోదు చేయబడుతాయని కావున ప్రజలు మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అందరు సహాకరించాలని, అలాగే మట్కా, పేకాట, అక్రమ మద్యం అమ్మకాలు చేసేవారిపై ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందని, ప్రశాంతతకు ఎవరు భంగం కలిగించరాదని ఎస్సై తెలిపారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

## వ్యక్తి పై దాడి కేసు నమోదు

**గోనెగండ్ల మార్చి 25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నెరుడుప్పల గ్రామానికి చెందిన బోయ చిన్నరాముడుపై ఆదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు దాడి చేసి రక్త గాయలు చేసినట్లు సీఐ రామకృష్ణయ్య తెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు బోయ చిన్నరాముడు తన పాత ఇంటిని తొలగించి కొత్త ఇల్లు నిర్మించుకోవాలని పాత ఇంటిని మట్టిని ట్రాక్టర్‌తో ఇతర ప్రాంతంకు తోలుతున్నాడు. మట్టిని ట్రాక్టర్‌లో తీసుకువెళ్లే సమయంలో ఇంటి పక్కన ఉన్న వారి నాపరాతి బండకు ట్రాక్టర్ తగిలింది దీంతో బండ పగిలి పోయింది. ఇంటి పక్కన్న బోయ కేశన్న, వెంకటేష్, మల్లికార్జున, జయమ్మలు మా నాపరాతి బండను ఎట్లాపగలగొట్టారు అంటు గొడవకు దిగి బోయ చిన్నరాముడు పై కర్రలతో దాడి చేసి రక్త గాయాలు ఆయ్యేలా కొట్టారు .గాయాల పాలైన బోయ చిన్నరాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రంగనాయకస్వామి రంగల్ దర్వేసి ఖాద్రిలను దర్శించుకున్న కాటసాని



**గడివేముల, మార్చి25, ప్రభాతవార్త;** మండలంలోని ఒండుట్ల గ్రామ సమీపంలో గల శ్రీలక్ష్మి రంగనాయకస్వామి రంగల్ దర్వేసి ఖాద్రి తిరుణాల సందర్భంగా స్వామివార్లను సోమవారం పాణ్యం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. శ్రీలక్ష్మి రంగనాయ కస్వామి, రంగల్ దర్వేసి ఖాద్రిస్వామివార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాల్గొని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గని ఆనంద్ రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, పోగుల చంద్రశేఖర్‌రెడ్డి, పెసరవాయి శ్రీకాంత్‌రెడ్డి, శిరుపా శ్రీనివాసరెడ్డి, గని ప్రతాపరెడ్డి, నల్లల ప్రభాకర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి..అభివృద్ధి చేస్తా !

## --వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్

**కొత్తపల్లి, మార్చి25, ప్రభాతవార్త :** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఆదరిస్తే నందికొట్కూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని నందికొట్కూర్ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ అన్నారు. ఆయన సోమవారం మండలంలోని నందికుంట, బావాపురం, దుద్యాల గ్రామాలలో సర పంచి పైరెడ్డి నిత్యలక్ష్మిదేవి, పైరెడ్డి నారాయణ రెడ్డి, ఎంపీటీసీ బాలరాజు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిదులు, వైసీపీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, అభివృద్ధిని వివరిస్తూ ప్రచారా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంక్షేమం అభివృద్ధి మరళ జరగాలంటే ఒక్క జగనన్న తోనే సాధ్యం అన్నారు. మళ్లి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నను గెలిపించుకోవాలన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న 5 సంవత్సరాలలో పార్టీలకతీతంగా ఏలాంటి అవినీతి జరగకుండ అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి నేరుగా సంక్షేమపథకాలు అందించాడన్నారు. మాకుమ్మడి పార్టీలు ఇచ్చే మోసపూరిత మాటలు నమ్మవద్దు అన్నారు. నందికొట్కూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం వైసీపీ తోనే సాధ్యం అన్నారు. నందికొట్కూర్ నియోజకవర్గ అభివృద్ధి కొసం శాప్ చైర్మన్, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సమన్వయంతో దారా సుధీర్ అనె నేను ఎమె ్మల్యే బరిలో ఉంటున్నానని తనను ఎన్నికల్లో గెలిపిస్తె నియోజకవర్గాన్ని అభివృద్దిపథంలో నడిపెందుకు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు సోమల సుధాకర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం రంగా, నాగంపల్లి సొసైటి చైర్మన్ జనార్ధన్ రెడ్డి, మండలకో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్, ఎంపీటీసీలు శివన్న, సర్పంచులు బాలఎల్లయ్య, మాజి వైస్ ఎంపీపీ శివపురం మాహబుబ్ భాష, వైసీపీ నాయకులు రవీంద్రారెడ్డి, రహంతుల్లా, స్వామిరెడ్డి, రమేష్ బాబు, నంద్యాల ఉస్మాన్, చింతమాను శ్రీనివాసులుయాదవ్, మద్దిలేటి యాదవ్, పరశురాముడు, బివి రమణ, జయరాం గౌడ్, జగదీష్ గౌడ్, సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారాదులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లీంలకు అతి పవిత్రమైనది రంజాన్ మాసం : బైరెడ్డి



**నంద్యాల, హస్పటల్ , మార్చి 25, ప్రభాతవార్త :** ముస్లీంలకు ఎంతో పవిత్రమైనది రంజామన్ మాసమని నంద్యాల పార్లమెంటు తెలుగుదేశం పార్టి అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. సోమవారము నంద్యాల పట్టణంలో బంగారు రంగుల సర్కిల్ నందు గల హజ్రత్ జమాల్ బాషా దర్గా ముత వల్లి దర్గాకమిటి సభ్యులు మరియు నంద్యాల టిడిపి పట్టన అధ్యక్షులు మానియార్ ఖలీల్ అహ్మద్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తారు విందులో బైరెడ్డిశబరి, యన్‌యండి ఫిరోజ్‌తో కలిసి పాల్గొన్నారు. అక్కడ దర్గాలో ప్రార్థనలో అమె పాల్గొన్నారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ ముస్లీంలకు రంజాన్ మాసము చాలా పవిత్రమైనదని చెప్పారు. 13 సంవత్సరాలుగా యన్‌యండి ఫరూక్ అద్వర్యంలో జరుగుతున్న ఈకార్యక్రమములో నేను ఈ రోజులు పాల్గొన్నడము నా జన్మ దన్యమైందన్నారు.

## నంద్యాలలో వైసిపికి షాక్

### -కాంగ్రెస్ తీర్థము పుచ్చుకున్న జెట్‌పిటిసి గోకుల్‌రెడ్డి



**నంద్యాల, మార్చి 25, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల వైసిపికి బారీ షాక్ తగిలిందిజెడ్‌పిటిసి సభ్యులు గోపవరము గోకులక్రిష్ణారెడ్డి ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టి తీర్థము పుచ్చుకున్నారు. నంద్యాల వైసిపిలో లోకల్ నాన్ లోకల్ అనే నినాదముతో అసమ్మతినేతగా పేరొందిన గోకుల్‌రెడ్డి ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టి ఎపి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా సమక్షంలో కాంగ్రెస్ పార్టిలో సోమవారము చేరారు. నంద్యాల మండల జెట్‌పిటిసి సభ్యులుగా ఉన్న గోకుల్‌రెడ్డి గత కొంత కాలంగా యయల్‌ఎ శిల్పారవిని విబేదించారు. సామాజిక బస్సు యా త్రలో నంద్యాల ప్రజలను ఉద్దేశించి రెచ్చగొట్టే మాటలు మాట్లాడారని శిల్పా కుటుంబాని నంద్యాల వదిలించే మగాడు లేడని పట్టలేదని అలాగే నీయమ్మ మొగుడు అనే పదాలు వాడారని గోకుల్‌రెడ్డి స్పందించారు. దీనితో అయన నంద్యాల వైసిపి తరుపున వేరు కుంపటి పెట్టారు. అనంతరము పార్టి అద ్యక్షులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి ఇక్కడ జరుగుతున్న జరిగిన విషయాలు చెప్పారు. ఒకానొక సమయంలో వైసిపి టికెట్టు గోకుల్‌రెడ్డికే అనే ప్రచారము కూడా సాగింది. దీనితో గోకులర్రెడ్డి దర్నాకు దిగగా పోలీసులు గృహనిర్బందము చేయడము తదితర సంఘటనలు చోటు చేసుకున్నాయి అయితే వైసిపి తిరిగి శిల్పారవికే టికెట్టు కేటాయించడముతో గోకుల్‌రెడ్డి ఇక పార్టిఓ ఇముడలేమని ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టి తీర్థము పుచ్చుకున్నారు. దీనితో నంద్యాలలో వైసిపి బారీ షాక్ తగిలిందని చెప్పాలి. రాబోవో అసెంబ్లీ ఎన్నికల్లో గోకుల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టి తరుపున రంగము ఉంటున్నట్లు సమాచారము.

## టిడిపి ఎంపీ అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలి

### -జనసేన జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు



**కర్నూలు విద్య, మార్చి 25, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాల టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల పార్లమెంటు అభ్యర్థుల విజయానికి కృషిచేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన కోర్డినేటర్ చింతా సురేష్‌బాబు కోరారు. అభ్యర్థులను వారి స్వగృహాల్లో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ కర్నూలు పార్లమెంటు స్థానానికి బస్తిపాటి నాగరాజు, నంద్యాల పార్లమెంటు స్థానానికి బైరెడ్డి శబరి ఉమ్మడి అభ్యర్థులుగా పోటీచేయబోతున్నారని వారికి ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ తరుపున సహాయ సహకారాలు అందిస్తామని వారి గెలుపుకు 14 ననియోజకవర్గాల్లో ప్రతిఒక్క జనసైనికుడు కృషిచేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలను అఖండ మెజార్టీతో గెలిపించుకొని కూటమికి కానుకగా ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు మంజునాథ్, బజారి, సుధాకర్, షబ్బీర్, సతీష్, మహబూబ్ బాష, ప్రవీణ్ కుమార్, కేకే బి తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల సేవలు మరువలేనివి

### :-ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి



**మంత్రాలయం, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వాలంటీర్లు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. సోమవారం మ ండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఉన్నతమ స్వగృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ వాలంటీర్లను చూస్తే టిడిపి నాయకులతో పాటు అధినేత చంద్రబాబు గుండెల్లో రైళ్ళు పరిగెడతాయన్నారు. కావున చంద్రబాబు, పవన్‌కళ్యాన్‌లకు వాలంటీర్లను కించపరిచే మాటలు వస్తాయన్నారు. మహిళల అదృశ్యానికి వాలంటీర్లు కారణమని తాము అధికారంలోకి వస్తే వాలంటీర్ల కథ తేలుస్తామని భయపెడుతున్నారన్నారు. విపక్షాలకు వారి కడుపులు నిండడం లేదు కాబట్టే వారికి వాలంటీర్లపై అసహ్యం ఉందన్నారు. వాలంటీర్లను ఉగ్రవాదులు, జిహాదీలతో పోల్చుతూ అవమానంగా మాట్లాడారన్నారు. కోవిడ్ సమయంలో వాలంటీర్లు చేసిన సేవలను ఎంత కొనియాడినా తక్కువేనన్నారు. తమ ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు చేశారన్నారు. అందుకే టిడిపి నాయకులు తాము అధికారం చేపడితే వాలంటీర్ల వ్యవస్థ తీసివేసి జన్మభూమి కమిటీలు వేస్తామంటున్నారు. కావున వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిడిపి నాయకులు వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అక్రమ మద్యం నిల్వలపై

# నిఘా ఉంచాలి

- ట్రాన్స్‌పోర్టు కేంద్రాలపై విరివిగా తనిఖీలు
- చీకటి వ్యాపారాలు చేసే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు
- స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య



**కోడుమూరు, మార్చి 25, ప్రభాతవార్త :** త్వరలో జరిగే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో అక్రమ మద్యం నిల్వలపై ప్రత్యేక నిఘా ఉంచాలని స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య ఆదేశించారు. సోమవారం స్థానిక సెబ్ కార్యాలయంలో నాటు సారా, అక్రమ మద్యం నిల్వలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన సూచనలపై ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో నాటా సారా స్థావరాలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతూ వీటిని ప్రొత్సహించే వారిపై పోలీసు చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం నిల్వలపై, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టులను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఇలాంటి వ్యాపారాలను చేసే, ఎంతటి వారైనా ఉపేక్షించరాదని తెలియజేస్తూ పాత నేరస్తులపై నిఘా పెంచాలని, అక్రమ మద్యం వ్యాపారాలకు ఉపయోగపడే మార్గాల్లో రూట్ వాచ్‌లు పెంచాలన్నారు. అంతేగాక చెక పోస్టులను బలోపేతం చేస్తూ అక్రమ మద్యాన్ని కట్టడి చేయాలని వెల్లడించారు. ఇప్పటి వరకు జిల్లాలో పలు నాటు సారా స్థావరాలపై దాడులు చేసి 354 కేసులు నమోదు చేసి, 5125 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని వాటిని ధ్వంసం చేశామన్నారు. ఇలాంటి చీకటి వ్యాపారాలు సాగించిన 149 మందిపై కేసులు నమోదు చేసి వారిని రిమాండుకు పంపామన్నారు. అంతే గాక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన అక్రమ మద్యంపై నమోదైన 410 కేసుల్లో 8084 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని 465 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అలాగే బెల్ట్ షాపులపై దాడులు జరిపి ఎపి రాష్ట్రానికి చెందిన 255 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఈ నేరాలకు పాల్పడిన 59 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇలాంటి నేరమయ జీవితాలను గడుపుతున్న వారిపై 826 మందిపై కేసులు నమోదు చేయడమే గాక ఈ వ్యాపారాలకు ఉపయోగించిన 101 వాహనాలను సీజ్ చేశామన్నారు. ఎన్నికల అధికారులు ఆదేశాల మేరకు అందరూ భాద్యతతో పనిచేయాలని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గరాదని, విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించరాదని, వీటిపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ వినోద్‌కుమార్, కోడుమూరు సెబ్ ఇన్‌స్పెక్టర్ రామాంజినేయులు, కర్నూలు డివిజన్ సెబ్ టాస్క్‌ఫోర్సు ఇన్‌స్పెక్టర్ నరసానాయుడు, ఎస్.ఐ అలీబేగ్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించడములో

### కాటసాని విఫలము-బిసి



**కోవెలకుంట్ల, మార్చి 25, ప్రభాతవార్త :** ప్రజలకు మౌళిక వసతులు అయిన తాగు నీరు. రహదారులు, సిసిరోడ్లు వీది దీపాలు డ్రైనేజి వ్యవస్థను కల్పించడము కాటసాని పూరి ్తగా విఫలం అయ్యాడని మాజీ యంయల్‌ఎ బిసి జనార్ధనరెడ్డి అన్నారు. సోమవారము కోవెలకుంట్ల పట్టణంలోని ముస్లీం మైనార్టి కాలనీలో సూపరు సిక్సు కార్యక్రమము అయన నిర్వహించారు. ఈ సందర్భముగా తెలుగు దేశం నాయకులు జనసేన నాయకులు గ్రామ ప్రజలకు అయనకు స్వాగతము పలికారు. అసందర భ్రముగా బిసి మాట్లాడుతూ మౌలిక వసతులు లేనిదే సామాజిక అర్థిక అబివృద్ధి ఉపాది అవకాశాలు విస్తరణ సాద్యపడదన్నారు రహదారులు విద్యుత్ నీటి సరఫరా వంటి సదుపాయాల కల్పనకు ఎంత బారీగా పెట్టుబడులు పెడితే అంత ఎక్కువగా అర్థిక అబివృద్ధి చెందుతుందని చెప్పారు. కానీ ఈ ఎమ్మెయల్ కాటసాని మౌలిక వసతులు కల్పించములో విఫలమై కల్లబొల్లి మాటలు చెప్పి బనగానపల్లె నియోజక వర్గ ప్రజలను మోసం చేస్తున్నాడని ద్వజమెత్తారు. కోవెలకుంట్ల పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ గడిచిన 5సంవత్సరాల్లో అత్యంత దారుణ స్థితికి చేరుకుందనా న్నారు. మురికి కాలువల్లో పూడికలు తీయడము కూడా మరిచి పోయారన్నారు. కోవెలకుంట్ల పట్టణంలో అనేక ప్రాంతాల్లో తాగునీటి సమస్యల విపరీతముగా ఉన్న గడిచిన 5సంవత్సరాలు కాలయాపన చేశాడు తప్ప ప్రజల సమస్యలను తీర్చాలన్న ఉద్దేశ్యం లేకుండా పోయిందన్నారు. కుందూరిజర్వాయరు 16 నెల్లో కట్టి చూపిస్తామని ప్రగల్బాలు పలికి నాలుగు సంవత్సరాలు గడిచిన కూడా ఒక్క ఇటుక కూడా పేర్చలేదన్నారు. కాటసాని రామిరెడ్డికి ప్రజల బాగోగులు పట్టించుకోవాలన్న చిత్తశుద్ది లేదన్నారు. అందుకే కుందూ నది మీద జోలదోరాశి రిజర్వాయరు విషయములో ప్రజలను నయవంచన చేశాడని అరోపించారు. 50 రోజుల్లో వచ్చే ఎలక్షన్‌లోమ సైకిల్‌గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే ఈ వైసిపి పాలననుండి ప్రజలకు విముక్తి లబిస్తుందని చెప్పారు.

## రాబోయేది తెదేపా ప్రభుత్వమే-కెఇ శ్యాంబాబు

### -ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం..



**వెల్దుర్తి, మార్చి25, ప్రభాతవార్త :** రాబోయేది తెదేపా ప్రభుత్వమే అని పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ శ్యాంబాబు అన్నారు. మండలంలోని యల్.నగరం, తాండ, పుల్లగుమ్మి గ్రామాల్లో ఆయన జిల్లా, మండల, గ్రామనాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు శ్యాంబాబు వివరించారు. ఇంకా కొద్దిరోజుల్లో తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మన గ్రామాలన్నీ మనమే అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ అరాచక పాలనకు ప్రజలంతా చరమగీతం పాడాలని ఆయన కోరారు. యల్.తాండలో హోలి పండుగ సందర్భంగా అక్కడి వాసులు రంగులు చల్లుకొని నృత్యం చేశారు. వారికి శ్యాంబాబు హోలి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, నాయకులు దేశాయ్ విజయమోహన్‌రెడ్డి, పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి, బొమ్మన రమాకాంత్‌రెడ్డి, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, క్రిష్ణగిరి మండల తెదేపా అధ్యక్షులు శ్రీరాములు, సూదేపల్లి జయరాముడు, అమర్‌నాథ్ గౌడ్, ఆలంకొండ రఫి, లక్ష్మీరెడ్డి, రామాంజనేయులు, గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు, సూదేపల్లి మోహన్‌రెడ్డి, రామచంద్రుడు, వీరభద్రుడు, రామళ్లకోట రామక్రిష్ణఆచారి, దేశాయ్ మహీధర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, కలుగోట్ల రామక్రిష్ణ, రామచంద్రనాయుడు, సుధాకర్‌గౌడ్, బజారు, అనసూర్యుడు, రాఘవేంద్రగౌడ్, రాజశేఖర్, గోపాల్, రాంబాబు, సూరి, ప్రసాద్, మహేష్ పాల్గొన్నారు.

## బడుగులను బలి తీసుకోవడమేనా సామాజిక న్యాయమంటే - మాజీ ఎమ్మెల్యే బీసీ



**బనగానపల్లెరూరల్, మార్చి25, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సోమవారం పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆస్తులకు రక్షణ లేదన్న విషయం చేనేత కుటుంబం బలవన్మరణంతో మరో సారి రుజువైందన్నారు. చేనేత కుటుంబం బలవన్మరణానికి సీఎం జగన్ ఏమి సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఇదేనా మీరు చెబుతున్న సామాజిక న్యాయమని ఆయన సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు జగన్‌రెడ్డిదే బాధ్యత అని ఆయన అన్నారు. వైకాపా నేతల భూకబ్జాలకు నిండు కుటుంబం బలైందని ఆయన విమర్శించారు. ఈ మేరకు రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు భార్య పద్మావతి చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యలకు పాల్పడడం చాలా బాధాకరమన్నారు. నీ సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసుకుంటున్నారంటే ఇక రాష్ట్రంలో ఉన్న పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. వ్యవస్థలను చేతిలోకి తీసుకుని రికార్డులు తారుమారు చేయడం జరుగుతుందన్నారు. వైకాపా నేతల వేధింపులను ఆ కుటుంబం తట్టుకోలేకపోయిందని అలాగే తమ సొంత భూమి కోల్పోవడంతో ప్రభుత్వం నా ్యయం చేయదనే ఆవేదనతోనే పాల సుబ్బారావు ఆత్మహత్యకు పాల్పడిందని ఆయన అన్నారు. బడుగు, బలహీన వర్గాలంటే జగన్‌రెడ్డికి చిన్నచూపు అని ఆయన పేర్కొన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టార్గెట్ చేసి మరి బిసిలను వేధిస్తున్నారని ఆయన తెలిపారు. బిసిల ఆస్తులు దిగమింగి వారిని బలి తీసుకోవడం జగన్‌రెడ్డికి అలవాటుగా మారిందని ఆయన మండిపడ్డారు. కొన్నాళ్ల క్రితం జగన్‌రెడ్డి సొంత జిల్లా కడపలో నందం సుబ్బయ్య అనే పద్మశాలి నేతను అత్యంత దారుణంగా హతమార్చారన్నారు. హతమార్చిన నిందితుల పై నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోనే ఇప్పుడు మరో దారుణానికి వైకాపా నాయకులు ఒడిగట్టారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాలు జగన్‌రెడ్డికి బుద్ది చెప్పడం ఖాయమని ఆయన తెలిపారు. ఇకనైనా బిసిల పై దమనకాండ ఆపి నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### వైభవంగా కాచూటి విశ్వేశ్వరస్వామి ఆలయ

## ప్రతిష్ఠోత్సవాలు



**కొలిమిగుండ్ల, మార్చి25, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని పెట్నికోట గ్రామ సమీపంలో వెలసిన కాచూటి విశ్వేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్ఠోత్సవ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ కమిటీ ఆధ్వర ్యంలో గత మూడు రోజులుగా విశేష పూజలు, అభిషేకాలు, ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఉమ్మడి కర్నూలు జిల్లా జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైఎస్సార్‌సీపీ కొలిమిగుండ్ల మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కామిని తిమ్మారెడ్డి , సత్యాల్‌రెడ్డి, నందిపాడు గురివిరెడ్డి, మహేశ్వరరెడ్డి, పలువురు వైఎసా ్సర్‌సీపీ నాయకులు పూజల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారి ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డిలకు ఆలయ ప్రధాన అర్చకులు, వేదమంత్రోచ్చరణలతో ఆశీర్వచనాలు అందించారు.

## యువత జగన్‌వైపు అడుగులు -ఎమ్మెల్యే శిల్పా రవి



**నంద్యాల క్రైం, మార్చి 25, ప్రభాతవార్త:** రియల్ లైఫ్ హీరోగా జగనన్న నిరూపించుకున్నారని ఆయనలో ఉన్న ధైర్యాన్ని చూసిన యువత ఆర్షించి వైసీపీలోకి రావ డం ఆనందకరంగా ఉందని నంద్యా ల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశో ర్‌రెడ్డి అన్నారు. సోమవారం 30 వార్డు నుంచి జాకీర్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత ఎమె ్మల్యే సమక్షంలో పార్టీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సోనియగాంధీ కాంగ్రెస్ పార్టీ, చంద్రబాబు లాంటి సీనియర్ నాయకులను సైతం ఒక్కడే ధైర్యంగా ఎదుర్కొని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చిన నిజజీవితం హీరో జగనన్న అన్నారు. జగనన్నను ఢీకొట్టడానికి సినీహీరోలు వివిధ పార్టీలు పొత్తులతో కలిసి కట్టుగా వస్తున్నా సింగిల్‌గా దమ్మున్న నాయకుడిగా ధైర్యంగా ఒక్కడే అందరిని ఢీకొట్టెందుకు సిద్దంగా ఉన్నారన్నారు. జగనన్న ప్రజలను, దేవుని నమ్ముకున్నాడని మంచిచేసిన నాయకుడిగా నేడు మీ ముందుకు వస్తున్నాడని ఓట్లువేసి మరోసారి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించాలని కోరారు. కరోనా కష్టకాలంలో రాత్రి పగలు నిలిచి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదు సంవత ్సరాలు రెండు సంవత ్సరాలు కరోనా కష్టాలతో కాలం వృధాయిందని కేవలం మూడు సంవత ్సరాల్లో రాష్ట్రంలో, నంద్యాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 15 సంవత ్సరాలు అనేక పదవులు పొందిన ఫరూక్ ప్రజల క్షేమాన్ని గాలికొదిలేశారని గుర్తుండిపోయే అభివృద్ధి కార్యక్రమాలు ఏమిచేశారో చెప్పాలన్నారు. మెడికల్ కళాశాల నుంచి చెప్పుకుంటు పోతే ఐటిఐ కళాశాల వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో గుర్తుండిపోయేలా చేశామన్నారు. విసి కాలనీ ఏవరి హయాంలో అభివృద్ధి అయిందో టిడిపి నాయకులు ప్రశ్నించుకోవాలని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పార్టీలో చేరిన వారు అల్లాబకాష్, ఫయాజ్, ఇమ్రాన్, షేక్షా , టోని, సుబాన్, రఫీ, బాషా, మహబూబ్‌వలి, సూరి, మన్సూర్, ఉశేన్, రవి పాల్గొన్నారు.

## ఆలూరు సమస్యలను పరిష్కరించండి

### :- తెదేపా జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్



**ఆలూరు, మార్చి 25, ప్రభాతవార్త :** ఆలూరులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కర్నూలు పార్లమెంట్ తెదేపా అభ్యర్థి పంచలింగాల నాగరాజుకు తెదేపా జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ విన్నవించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తరబడి ఆలూరు ప్రజలు తాగు, సాగునీటి కోసం రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారన్నారు. ఆలూరు నియోజకవర్గంలో వేదావతి, నగరడోన ప్రాజెక్టులు నిర్మిస్తే సాగు, తాగునీటి శాశ్వత పరిష్కారం కలుగుతుందన్నారు. ఆలూరు ప్రజల సమస్యల పరిష్కారం కోసం హామీ ఇస్తే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు.

## 12 మంది రౌడీషీటర్లపై బైండోవర్ కేసులు

**ఆవుకు, మార్చి 25, ప్రభాతవార్త:** ఆవుకు మండలంలో ఉన్న వివిధ గ్రామాలకు చెందిన 12 మంది రౌడీషిటర్లు, మరియు ఒకసస్పెక్టులపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఆవుకు ఎస్ఐ ఆదివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చనుగొండ్ల గ్రామానికి చెందిన 8 మంది, వేములపాడు గ్రామానికి చెందిన ఇద్దరు, లింగంబోర్డు గ్రామానికి చెందిన ఒకరు, రామాపురం గ్రామంలో ఒకరు మరియు ఒకరుసస్పెక్టును, గుండ్లశింగారం గ్రామానికి చెందిన ఒకరు మొత్తం 12 మందిపై శాంతిభద్రతల దృష్ట్యా ఆవుకు ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## త్వరలో నియోజకవర్గంలో పర్యటిస్తా - ఎమ్మెల్యే ఆర్థర్



**నందికొట్కూరు, మార్చి 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు త్వరలోనే నియోజకవర్గంలో పర్యటిస్తానని నిమోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అభ్యర్థులను రెండు మూడు రోజులలో ప్రకటిస్తుందన్నారు. మంచి రోజు చూచుకొని నియోజకవర్గంలోని ప్రజలను కలుస్తానని, వారు తనను ఆదరిస్తారన్న నమ్మకం ఉందని, నిత్యం ప్రజల శ్రేయస్సు కోసమే పని చేశానని జరిగిన పరిణామాల వలన కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని తిరిగి ప్రజల తీర్పు కోరడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన అనంతరం తొలిసారిగా పార్టీ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే ఆర్థర్‌ను పలువురు నాయకులు కలిసారు.

## అక్రమ మద్యం పట్టివేత

**నందవరం, మార్చి 25, ప్రభాతవార్త:** అక్రమ మద్యం తీసుకోస్తున్న ఒక వ్యక్తిని అరెస్టుచేసినట్లు నందవరం ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు. సోమవారం మండల పరిధిలోని నాగలదిన్నె, తుంగభద్ర వంతెన దగ్గర కర్నాటక మద్యాన్ని తరలిస్తున్న తుంగభద్ర బ్రిడ్జి చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తుండగా తిమ్మాపురం గ్రామానికి చెందిన బోయ నల్లబోతుల రామలింగప్ప కుమారుడు బోయ నల్లబోతుల నాయుడు మద్యంతో పట్టుబడ్డారు. పట్టుకొని వారి దగ్గర నుండి ఒరిజినల్ విస్కీ-228, 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసినట్లు నందవరం మండల ఎస్ఐ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల మద్యం, పేకాట వంటి వాటిలో పట్టుబడ్డ వారిని ఉపేక్షించేది లేదని అట్టివారిపై క్రిమినల్‌కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖర్, హెడ్‌కానిస్టేబుల్ ఆంజనేయులు, పరమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి స్పాట్ రెమ్యూనరేషన్ భారీగా పెంపు




**నంద్యాల విద్య, మార్చి 25, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలు దిద్దే కార్యక్రమం నంద్యాల జిల్లాలో ఏప్రిల్ 1వ తేది నుండి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి జవాబు పత్రాల మూల్యాంకనం విధుల్లో పాల్గొంటున్న అన్ని క్యాడర్‌లకు రెమ్యూనరేషన్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దాదాపు 10 సంవత ్సరాల తరువాత ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకోవడంతో ఎస్టీయు రాష్ట్ర నాయకులు గోపాలకృష్ణ, చంద్రశేఖర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి, అజాం బేగ్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఎస్టీయు భవన్‌లో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. గతంలో తక్కువ రెమ్యూనరేషన్ వచ్చేది. స్పెషల్ అసిస్టెంట్‌లకు రూ.137ల నుంచి రూ.300లకు పెంచారు. జవాబు పత్రాలు దిద్దేందుకు ఒక్కొక్క పేపర్‌కు రూ.6.60 పైసల నుంచి రూ.10లకు పెంచారు. సిఈలకు రూ.264 నుంచి రూ.396లకు పెంచారు. ఏసిఇ, డిప్యూటి క్యాంపు అఫీసర్లకు కూడ భారీ ఎత్తున రెమ్యూనరేషన్ పెంచారు. డిప్యూటి క్యాంపు అఫీసర్లకు రూ.330ల నుంచి రూ.495లకు పెంచారు. క్యాంపు అఫీసర్లకు రూ.3985ల నుంచి రూ.578లకు పెంచారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా ఇన్విజిలెటర్లకు కూడ రెమ్యూనరేషన్ పెరిగింది. కంటింజెంట్ పనులకు ఒక్కొక్క విద్యార్థిపై రూ.8 నుంచి 10లకు పెంచారు. ఏ జిల్లాలోను ఆ జిల్లాలోనే మూల్యాంకణం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మూల్యాంకణంకు 60 సంవత ్సరాల పైబడిన ఉపాధ్యాయులకు, చిన్నపిల్లల తల్లులకు, గర్భవతులకు మినహాయింపు ఇవ్వాలని ప్యాప్టో నాయకులు డిఈఓకు వినతిపత్రం ఇచ్చారు. వైద్యధృవీకరణ పత్రం సమర్పించాలని ఆయన అదేశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.